https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం



పేజీలు : 12 | బుధవారం సెప్టెంబర్ 13-2023 | https://vijayamdaily.com

## ఖమ్మం కాంగ్రెస్ మీటింగ్‌లో

# గలాట..



### కార్యకర్తల్లో టిక్కెట్ల లొల్లి



- ఇంచార్జ్ ముంగటనే హీరోయిజం
- బీసీ నినాదం ఎత్తిన హనుమంతన్న
- పొంగులేటికి టిక్కెట్ ఎట్లిస్తరన్న పోట్ల నాగేశ్వరరావు
- నేతలు సర్ధిచెప్పిన వినని కార్యకర్తలు
- సమావేశం మధ్యలోనే వెళ్లిపోయిన భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వివరాలు 2లో..

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
ఖమ్మం కాంగ్రెస్‌లో గలాట జరిగింది.. కార్యకర్తలందరు తమ నేతల వద్ద హీరోయిజం చూపించే ప్రయత్నం చేశారు.. వ్యక్తిగత భజనతో అరుపులు, కేకల నడుమ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ విజయభేరి సన్నాహక సమావేశం రసాభాసగా మారింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ నాయకుడి పేరుతో పెద్దపెట్టున నినాదాలు చేశారు. సీఎం సీఎం అంటూ కొందరు నినాదాలు చేస్తే, పొంగులేటి జిందాబాద్ అంటూ కొందరు, రాయల నాగేశ్వరరావు జిందాబాద్..

## తెలంగాణలో

# పిపుల్స్ సర్కార్ తథ్యం..!

### బీజేపీ, బీఆర్ఎస్ ఒక గూటి పక్షులే

- బీజేపీ క్యాపిటలిస్టుల పార్టీ.. బీఆర్ఎస్ పిడలస్ట్ పార్టీ
- దేశ సంపద క్యాప్టలిస్ట్ ల చేతిలో.. రాష్ట్ర సంపద దొరల చేతిలో బంధీ అయ్యింది
- రెండు పార్టీలు కలిసి దేశ రాజ్యంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నాయి
- వాటి ఉడత ఊపులకు తెలంగాణ ప్రజానికం తల ఊపేది లేదు
- రాబోయే కచ్చితంగా ఇందిరమ్మ రాజ్యమే
- ఈనెల 15న తెలంగాణ తల్లి, వారి కుటుంబం హైదరాబాద్ కు వస్తున్నారు
- ఈనెల17న తుక్కగూడ బహిరంగ సభకు భారీగా జనం తరలిరావాలి
- విలేకర్ల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- విజయబేరి బహిరంగ సభను సక్సెస్ చేయాలని కోరిన అబ్జర్వర్ నసీం ఖాన్

3లో..



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
రాబోయే ఎన్ననికల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రజల రాజ్యం రావడం ఖాయమని, ప్రజల రాజ్యమంటేనే ఇందిరమ్మ రాజ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వ రాజ్యమని, ఆ ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయమని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన అధినేత్రి సోనియా గాంధీ ముఖ్యఅతిథిగా

# అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు శుభవార్త

- మినీ అంగన్ వాడీలను ప్రధాన అంగన్ వాడీలో అప్ గ్రేడ్ చేస్తూ జీవో జారీ
- 65ఏళ్ల వయస్సును నిర్దేశిస్తూ జీవో జారీ
- సంతోషం వ్యక్తం చేస్తున్న అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లు
- రాష్ట్రలో ఉన్న 3,989 మినీ అంగన్‌వాడీ కేంద్రాలకు అవకాశం
- ఉద్యోగ విరమణకు అంగన్ వాడీ టీచర్లకు రూ.1లక్ష, మినీ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు రూ.50వేలు అందిస్తూ ప్రభుత్వ నిర్ణయం
- ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు

4లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
తెలంగాణ రాష్ట్రంలో అంగన్ వాడీ, మినీ అంగన్ వాడీ టీచర్లకు, హెల్పర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. మినీ అంగన్ వాడీ కేంద్రాలను, ప్రధాన అంగన్ వాడీ కేంద్రలకు అఫ్ గ్రేడ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

# ఖమ్మం కాంగ్రెస్ మీటింగ్‌లో గలాట

(మొదటిపేజీ తరువాయి..)

" అంటూ మరికొంత మంది, రేణుక చౌదరి నాయకత్వం వర్ధిలాలి అంటూ మరికొంత మంది నినాదాలు చేయడంతో సన్నాహక సమావేశం కాస్తా..నినాదాల సమావేశంగా మారింది. నేతలు ఎంత మొత్తుకున్న కార్యకర్తలు, నాయకుల్లో మార్పులు రాలేదు.. నాయకులు మాట్లాడుతున్న సమయంలో కార్యకర్తల అరుపులు,కేకలతో జిల్లా పార్టీ మీటింగ్ హాల్ దద్దరేల్లింది.. దీంతో అరుపుల నడుమ మీటింగ్ ను నాయకులు కొనసాగించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 17న హైదరాబాద్ లో జరిగే విజయభేరి బహిరంగ సభ సన్నాహక సమావేశం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లాలోని కాంగ్రెస్ అతిరథ మహారధులు హాజరైయ్యారు . ఏఐసీసీ నుంచి వచ్చిన కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంట్ ఏఐసీసీ ఇంచార్జి ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమంత రావు, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి , మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, భద్రాచలం ఎమ్మెల్యే పొందే వీరయ్య, ఖమ్మం జిల్లా, నగర కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గప్రసాద్, మహ్మద్ జావిద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, యడవల్లి క్రిష్ణ తదితరులు హాజరైయ్యారు .. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు సమావేశాన్ని ప్రారంభించగా, మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హనుమంత్ రావు మాట్లాడుతున్నారు. ఈ సందర్భంలో కొంత మంది కార్యకర్తలు వీహెచ్ పై గొడవకు దిగారు. మీకేమి హక్కు ఉందని ఖమ్మంకు వస్తున్నారు, ఇక్కడ నాయకులు లేరా..? అంటూ ఓ కార్యకర్త ప్రశ్నించగా, వీహెచ్ అతని సీరియస్ అయ్యారు. ఆయన వారిస్తుండగా కార్యకర్తలు గోడవకు దిగారు. తీవ్ర వాగ్వివాదం.. స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. గో బ్యాక్ విహెచ్ అంటూ ఓ వర్గం నినాదాలు చేశారు. మరో వర్గం ఉమ్మడి ఖమ్మంలో మూడు జనరల్ స్థానాల్లో ఒక్కటైన బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో



బీసీలకు అన్యాయం చేస్తున్నరని అనడంతో ఆ సమావేశం మరింత రసాభాసాగా మారింది. కార్యకర్తలు, నాయకుల మధ్య పరస్పర వాధనలు జరిగాయి. ఒక సందర్భంలో ఒకరిపై ఒకరు కారాలు మిరియాలు నూరుకున్నారు .. జై భట్టి, సీఎం భట్టి, జై రాయల, జై పోట్ల, జై పొంగులేటి, లాంటి నినాదాలతో కాంగ్రెస్ కార్యాలయం దద్దరిల్లింది హైద్రాబాద్ లో జరిగే విజయభేరి సభ కన్నా టిక్కెట్ల కోసం ఎవరికీ లొల్లి చేయడంతో సమావేశం రసాభాసగా మారింది. వీరి ప్రవర్తన కొత్తగా కాంగ్రెస్ లోకి వచ్చిన వాళ్లను కంగు తినిపించగా, పాతవాళ్ళు ఇది మాపార్టీలో సర్వసాధారణమే అంటూ కొట్టిపారేస్తున్నారు.

### 17న విజయభేరి సభ కన్నుల పండుగ జరుగుతుంది

ఈనెల 17న హైదరాబాద్ లోని తుక్కగూడలో జరిగే బహిరంగ సభ కన్నుల పండుగగా జరుగుతుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. ఈనెల 15,16న రెండు రోజుల పాటు హైదరాబాద్ లో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియగాంధీతో పాటు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, సీడబ్ల్యూసీ సభ్యులు, పీసీసీ, సీఎల్పీ అధ్యక్షులు హాజరువుతున్నారని అన్నారు. ఈ సమావేశం తెలంగాణలో జరగడం సంతోషకరమని, ఇది పార్టీతో పాటు తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఐదు అద్భుతమైన పథకాలతో సోనియాగాంధీ తెలంగాణకు వస్తున్నారని, ఐదు పథకాలతో కూడిన గ్యారెంటీ కార్డుతో ప్రజల ముందుకు వస్తున్నారని అన్నారు. అనంతరం ఈనెల 17న బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభకు 15లక్షల మంది జనం తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సభ ఉంటుందన్నారు. ఈ సభకు భారీగా జనం తరలివచ్చి విజయవంతం చేయాలని, ఈ సభను చూసిన తరువాత సీఎం కేసీఆర్ గుండెల్లో రైళ్లు పరుగెత్తాలని అన్నారు.

### కాంగ్రెస్‌కి ఒక చరిత్ర ఉంది: ఆరీఫ్ ఖాన్

కాంగ్రెస్‌కి ఒక చరిత్ర ఉందని, ఆ చరిత్రను చరిపితే చేదేది కాదని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు ఆరీఫ్ నసీమ్ ఖాన్ మాట్లాడుతూ అసెంబ్లీల వారీగా సమీక్షలు ఏర్పాటు చేసి అందరి అభిప్రాయం తీసుకుంటామన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అన్నారు. ఇచ్చిన కాంగ్రెస్ ను కాదని టి(బి)ఆర్ఎస్ కి అధికారం కట్టబెట్టారని , పదేళ్ళ లో సీఎం కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. కేసీఆర్ బిజెపి కి మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర కి కేసీఆర్ వచ్చాడు డబ్బుల ప్రలోభాలతో స్థానిక నేతలను కొంటున్నాడని ఆరోపించారు.అన్ని వందల కోట్లు కేసీఆర్ కు ఎక్కడవి అని ప్రశ్నించారు.

### పార్టీని నమ్మినోళ్ల సంగతేంటి..?

మాజీ మంత్రి రేణుక మాట్లాడుతూ జిల్లాలో కొంచెం మా నేతల మనోభావాలు చేదిరాయని అన్నారు. 30, 40 ఏళ్ళు పార్టీ జెండా మోసినోళ్ళకు ప్రియార్టీ ఇవ్వలేదన్నారు. తప్పుడు సమాచారాలు, తప్పుడు నివేదికలు ఇచ్చి కొంత మందికి అన్యాయం చేశారని తెలిపారు. ఎవరు ఏం చేసినా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కంచుకోటని అన్నారు. కేసులు పెట్టి వేధిస్తున్నారు.. ముస్తాఫాపై అక్రమ కేసులు పెట్టి చెంచెల గూడ జైల్లో పెట్టారు. ఖబర్దార్ మంత్రి పువ్వాడ అజయ్.. నీ ఆటలు ఇక సాగవని హెచ్చరించారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా ఉన్నారని, బ్రద్రర్స్ మీరు మారండి అంటూ పోలీసులకు హితవు పలికారు. గాలి కాంగ్రెస్ వైపు మారింది.. వచ్చేది మా ప్రభుత్వమన్నారు.

### మన కుటుంబంలో గొడవలోద్దు..కలిసి పనిచేద్దాం: పొంగులేటి

ఇది మన కుటుంబం.. గొడవలు వద్దని హితవు పలికారు. పెద్దవాళ్లందరిని గౌరవించుకోవాలని మాజీ ఎంపీ పోంగులేటి శ్రీనివాస రెడ్డి కోరారు. మనం ఒక్కళ్లమే కాదు..పార్టీ అంటే అందరూ ఉండాలన్నారు. ఇది మన సభ.. ఎదో శత్రువు సభలా కోట్లాడితే ఏలా? 17న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. అధికారం వచ్చాక కోట్లాడుకుందాం.. పోట్లాడుకుందా..అధికారం వచ్చిన తరువాత చూసుకుందాం ఇప్పటికే చాలా పలుచనవుతున్నాం.. పార్టీకి నష్టం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు మద్దతు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారు..





## కోణార్క్ ఎక్స్ ప్రెస్‌లో పోలీస్ తనిఖీలు

### 40 కేజీల ఎండు గంజాయి స్వాధీనం

(ఖమ్మం క్రైమ్-విజయంన్యూస్)

ఖమ్మం ఎక్సైజ్ డీసీ జనార్దన్ రెడ్డి, ఏసీ గణేష్ ఆదేశానుసారం ఏఈఎస్ తిరుపతి ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ టీం ఖమ్మం, టాస్క్ ఫోర్స్ టీం ఖమ్మం, మధిర ఎక్సైజ్ టీం, ఆర్పీఎఫ్ ఖమ్మం వారి సహాయంతో రైల్వే పోలీసులు కోణార్క్ రైలు ను మధిర నుండి ఖమ్మం వరకు తనిఖీ లు చేశారు. అనుమామాస్పదంగా ఉన్న బాగ్స్ ను తనిఖీ చేయగా సుమారుగా 40కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఆ బాగ్స్ ఎవరివి అని అధికారులు విచారిస్తున్నారు. పట్టుకున్న గంజాయి విలువ ?6,00,000 ఉంటుందని పేర్కొన్నారు. ఇట్టి దాడులలో ఏఈఎస్ తిరుపతి, ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐలు సర్వేశ్వర్, మధిర సీఐ ప్రసాద్, ఎస్ఐలు, చంద్రశేఖర్, అచ్చారావు, ప్రసన్న కుమార్ (రైల్వే అధికారి), సిబ్బంది వలరాజు, సుదీర్, హరీష్, హన్మంతరావు ,వెంకటేష్, రియాజ్, ముస్తఫా రైల్వే అధికారులు పాల్గొన్నారు.



ఖాళీల వివరాలు :

ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యూకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యూకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# తెలంగాణలో పిపుల్స్ సర్కార్ తథ్యం

**(మొదటిపేజీ తరువాయి..)**

హాజరయ్యే విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు కదిలి రావాలని కోరారు. రాష్ట్ర ప్రజల స్థితిగతులు మార్చే విధంగా, భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా హైదరాబాదులో నిర్వహించే విజయభేరి బహిరంగ సభలో సోనియా గాంధీ ఐదు గ్యారెంటీ కార్డుతో వస్తున్నారని, ప్రజలకు మేలు చేసే ఈ ఐదు పథకాలను విజయబేరి సభలో ప్రకటిస్తారని, ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పథకాలను అమలు చేసి తీరుతామని అన్నారు. విజయభేరి బహిరంగ సభ విజయవంతం కోసం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఊరురా, బూత్ ల వారిగా సమావేశాలు నిర్వహించి బహిరంగ సభకు ప్రతి బూత్ నుంచి ప్రజలు తరలివచ్చేలా చూడాలని పిలుపునిచ్చారు. ఈ రోజు నుంచి ఈ నెల 15వ తేదీ వరకు బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు చేసిన తప్పిదాలు, వైఫల్యాలు, సంపద లూటీ, ఆర్థిక దోపిడీ, ప్రజలు పడుతున్న ఇబ్బందులను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా చార్జ్‌షీట్ వేయాలని నిర్ణయించామన్నారు. ఈ నెల 17న విజయభేరి బహిరంగ సభలో సోనియా గాంధీ ప్రకటించే గ్యారెంటీ కార్డు ప్రకటనలను 18న సిడబ్ల్యుసి సభ్యులతో కలిసి గడప గడపకు వెళ్లి గ్యారంటీ కార్డులు పంపిణీ చేసి ప్రజలను కాంగ్రెస్ పార్టీలో మమేకం చేస్తామన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన గ్యారెంటీ కార్డు ప్రకటనలు 2023- 24 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి



రాగానే తూ.చ తప్పకుండా అమలు చేస్తామన్న భరోసా ప్రజలకు కల్పిస్తామన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు వేరు

## వేరు కాదు రెండు ఒకటే..

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ ఒక్కతాను ముక్కలేనని, బీజేపీ పార్టీకి బీఆర్ఎస్ పార్టీ బీటీమ్ అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. బిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని, ఎందుకంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో తీసుకువచ్చిన అనేక బిల్లులకు బిఆర్ఎస్ ఎంపీలు ఓట్లు వేశారని, బిజెపిని సమర్థించిన బీఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్టుగానే అవుతుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం మార్చడం కోసం కుట్ర, మతాల పేరిట విభజించి దేశ సంపద, వనరులను బహుళ జాతి కంపెనీలకు దోచిపెడుతున్నదని విమ్మర్శించారు. కేంద్రంలో క్యాపిటలిస్టుల కు కొమ్ముగాస్తున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమని, రాష్ట్రంలో పీడలిస్టుల పార్టీ బిఆర్ఎస్ అని, క్యాపిటలిస్టులు, ఫ్యూడలిస్టులు దేశ ప్రజాస్వామ్యాన్ని గుప్పిట్లో పెట్టుకోవాలని కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు.

## ప్రమాదంలో ఉన్న ప్రజాస్వామ్యం

దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందాని, ఆ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోకపోతే సామాన్య మానవుడు జీవించే పరిస్థితి ఉండబోదని, బ్రిటీష్ పాలన మరోసారి సాధ్యమవుతుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ నుంచి కాపాడేది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ద్వారా దేశ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందామని, ప్రభుత్వ వ్యవస్థలు, ఆస్తులు అమ్మేస్తున్న బిజెపి, ప్రభుత్వ భూములు అమ్ముతూ.. అప్పులు చేస్తున్న బిఆర్ఎస్ నుంచి ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ మాత్రమే కాపాడగలుగుతుందన్నారు. అందుకే ప్రజలందరు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు.

## ప్రధాని కక్షసాధింపు చర్య

ప్రధాని నరేంద్ర మోడీ కక్ష్య సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పైన అక్రమ కేసు పెట్టి, జైలు శిక్ష పడేలా చేసి, పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయించి, నివాసం ఉంటున్న ఇల్లును ఖాళీ చేయించి గెంటి వేయించడం కక్ష్య సాధింపు చర్యే అని, ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు సిద్ధాంత ప్రకారంగా ముందుకు వెళ్లాలి కానీ వ్యక్తిగత కక్ష్య సాధింపులకు పాల్పడటం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక ఏఐసిసి, సిఈసి మార్గదర్శకాల ప్రకారం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీలో చేరికలు ముందస్తుగా ప్రకటించడం వ్యూహాత్మకం కాదని, తెలంగాణలో దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిపక్షం ప్రజాస్వామ్యం లేకుండా చేసింది. ప్రభుత్వ వేధింపులు నిర్బంధాన్ని ఎదుర్కొంటూ కొద్ది మంది కాంగ్రెస్ ను కాపాడుతూ వచ్చారని అన్నారు. కాంగ్రెస్ భావ జాలాన్ని ప్రచారం చేసి బ్రతికిస్తూ వచ్చే వారికి కాంగ్రెస్ పార్టీ తప్పనిసరిగా గుర్తిస్తుందన్నారు.

## 17న బహిరంగ సభను జయప్రదం చేయండి

ఈనెల 17న హైదరాబాద్ లోని తుక్కగూడలో జరిగే విజయభేరి బహిరంగ సభకు భారీగా జనసమీకరణ చేసి, సభను జయప్రదం చేయాలని ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్, మహారాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నసీం ఖాన్ పిలుపునిచ్చారు. కేంద్రం కక్ష్యపూరిత దోరణిలో ప్రతిపక్ష నాయకులు, ప్రతిపక్ష ప్రభుత్వాలపై కన్నేసి కోట్ల రూపాయలు దారపోసి ప్రభుత్వాలను కూలగొట్టి రాజ్యాన్ని వేలాలని చూస్తున్నారని, నరేంద్రమోడీ పరిపాలనను ప్రజలందరు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. అందుకే ఇందిరమ్మ రాజ్యం రావాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అది సాధ్యం కావాలంటే ఈనెల 17న హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్లా దుర్గప్రసాద్, మహ్మద్ జావిద, మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి హనుమంత్ రావు, మాజీ మంత్రి, పీసీసీ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్, మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, పుచ్చకాయల వీరభద్రం, అనుబంధ సంఘాల అధ్యక్షులు మొక్కా శేఖర్, బొడ్డు బొందయ్య, ఎడవల్లి సంతోష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య తదితరులు హాజరైయ్యారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

- గ్రామ గ్రామాన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించాలి.
- 16 న భక్త రామదాసు కళాక్షేత్రంలో వారోత్సవాల సభ, హాజరుకానున్న రాష్ట్ర నేతలు
- జిల్లా నలుమూలల నుంచి జిల్లా కేంద్రానికి భారీ మోటార్ సైకిల్ ప్రదర్శన
- సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్

**ఖమ్మం, సెప్టెంబర్ 12(విజయం న్యూస్)-**

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్ లు అన్నారు. మంగళవారం నాడు ఖమ్మం సుందరయ్య భవనం నందు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గవీటి సరళ అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ పాలేరు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గోని మాట్లాడారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ప్రజా ఉద్యమాలలో ముందుకు సాగాలన్నారు. నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి రజాకారులకు ముచ్చెమటలు పట్టించి “నీ బాంచన్ కాల్మొక్త దొర” అనే బానిసత్వాన్ని ఎదిరించి “బద్మాష్ నా కొడకా” అంటూ తిరగబడిన గొప్ప వీరులను కన్న ప్రాంతం ఖమ్మం అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగు వేలమంది అమరుల్కైనారని, 10 లక్షల ఎకరాల భూమిని పేదప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు. ఇంతటి చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి ముస్లింలకు జరిగిన చరిత్ర అంటూ పక్కదారి పట్టిస్తున్నారని సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని వారు అన్నారు. కాబట్టి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను గ్రామ గ్రామాన జరపాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈనెల 16వ తేదీన సాయంత్రం 5 గంటలకు భక్తరామదాసు కళాక్షేత్రంలో భారీ సభను నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. 16వ తారీకున ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి బైక్ ర్యాలీలు ఖమ్మం నగరానికి చేరుకుంటాయని తెలిపారు. కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ మండలాలకు చెందిన బైక్ ర్యాలీ వరంగల్ క్రాస్ రోడ్డు తమ్మినేని సుబ్బయ్య భవనం నుంచి ప్రారంభం అవుతుందని అక్కడి నుండి జలగం నగర్ కాల్వ ఒడ్డు రోడ్డు మీదగా భక్త రామదాసుకు




చేరుకుంటుందని అన్నారు. వైరా రూరల్, వైరా టౌన్, కొణిజర్ల, ఖమ్మం అర్బన్, హవేలి, ఖమ్మం 2 టౌన్ మండలాల నుండి మోటార్ సైకిల్లు శ్రీశ్రీ విగ్రహం మీదుగా వైరా రోడ్డు కవర్ చేస్తూ సాగుతాయి అన్నారు. సింగరేణి కామేపల్లి రఘునాథపాలెం మండలాల నుండి ఇల్లెందు రోడ్డు మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ నుంచి బైపాస్ రోడ్డు మీదుగా ర్యాలీ వస్తుందని అన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ర్యాలీ మండల కేంద్రం నుంచి ఖమ్మం నగరానికి చేరుకుంటుందని అన్నారు. బోనకల్లు చింతకాని ఖమ్మం 1 టౌన్ మండలాలకు చెందిన వాహనాలు ముస్తఫా నగర్ చర్చి కాంపౌండ్ జడ్పీ సెంటర్ మీదగా వస్తాయని, ముదిగొండ ఖమ్మం 3 టౌన్ మండలాలకు చెందిన వాహనాలు ప్రకాష్ నగర్ శ్రీనివాస్‌నగర్ గాంధీచౌక్ లను కవర్ చేసుకుంటూ కళాక్షేత్రానికి చేరుకుంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, కొమ్ము శీను, ఉరడి సుదర్శన్‌రెడ్డి, ఎర్ర శ్రీనివాస్, ఎస్ నవీన్ రెడ్డి, కూసుమంచి నేలకొండపల్లి మండల కార్యదర్శులు రమణారెడ్డి, కె.వి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి సారించింది

## ఆరోగ్య మహిళ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్, మేయర్

**ఖమ్మం, సెప్టెంబర్ 12(విజయంన్యూస్):**

మహిళల ఆరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మహిళలు ఆరోగ్యంగా ఉండాలని, వారికి ప్రత్యేకంగా పలు వ్యాధులుపై అవగాహన కల్పించడంతో పాటు చికిత్సలు నిర్వహించేందుకు ప్రత్యేక ఆరోగ్య మహిళాకేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం స్థానిక పాత మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని బస్తీ దవాఖానాలో ఏర్పాటు చేసిన నూతన ఆరోగ్య మహిళ కేంద్రాన్ని కలెక్టర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా మహిళ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేకంగా ప్రతీ మంగళవారం మహిళలకు ప్రత్యేక ఓపీని ఏర్పాటు చేసి మహిళలకు సంబంధించి క్యాన్సర్ స్క్రీనింగ్, ఓరల్ కాన్సర్, బ్రెస్ట్ కాన్సర్, దయాగ్నోస్టిక్ , సూక్ష్మపోషక లోపాలు, మూత్ర నాళిక ఇన్ఫెక్షన్స్ , పీసీవోడీ, ఎస్ టిఐ, స్త్రీల శరీర బరువు నిర్వహణ తదితర మహిళల వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నట్లు ఆయన అన్నారు. మొదటి విడతగా మార్చి 8 మహిళా దినోత్సవం నాడు జిల్లాలో 6 ఆరోగ్య మహిళ కేంద్రాలు ఎం.వి. పాలెం, మంచుకొండ, వైరా, కామేపల్లి, చెన్నూరు, బోనకల్ లలో ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఇప్పటివరకు ఈ కేంద్రాలలో 5795 మంది నమోదై చికిత్స పొందినట్లు, వీరిలో 790 మందికి ఉన్నత ఆరోగ్య కేంద్రాలకు రెఫర్ చేసినట్లు ఆయన అన్నారు. రెండో విడతగా స్థానిక పాత మునిసిపల్ కార్పొరేషన్ లోని బస్తీ దవాఖాన, సుబ్లేడు, ముదిగొండ, నేలకొండపల్లి, వేంసూరు, లంకాసాగర్ లలో ఆరోగ్య మహిళా కేంద్రాలు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రతీ మంగళవారం ప్రత్యేకంగా మహిళా విభాగంచే ప్రత్యేక డాక్టర్ లతో మహిళలకు పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఆరోగ్య మహిళ కేంద్రంపై బోర్డు ప్రదర్శించాలని, ఆరోగ్య మహిళా కేంద్రం నిర్వహిస్తున్నట్లు అందరికి తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళ కేంద్రాలపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల కోసం, పూర్తి మహిళా వైద్యులు, సిబ్బందితో ఆరోగ్య మహిళ కేంద్రాలు ఏర్పాటుచేసిందని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య మహిళ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ప్రోగ్రామ్ అధికారి డా. సైదులు, మెప్మా డిఎంసి సుజాత, వైద్యాధికారులు డా. సంధ్యారాణి, డా. రీతూ చౌదరి, డా. అవేంజిలిన, డా. లోహిత, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# గిరిజన జాతీయ మహాసభలకు బాలాజీ

**ఏన్కూరు సెప్టెంబర్ 12 (విజయం న్యూస్)**



గిరిజన జాతీయ మహాసభలు ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ (ఏ.వి.ఆర్.యం) నాలుగవ జాతీయ మహాసభలు ఈనెల 19 నుంచి 21 వరకు తమిళనాడు రాష్ట్రం నమక్కల్ జిల్లా కేంద్రంలో జరుగు మహాసభలకు ఏన్కూర్ మండలం హిమామ్ నగర్ చెందిన తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు బాలాజీ ప్రతినిధిగా ఎంపికైనట్లు ఆయన తెలిపారు. అనేక గిరిజన ఉద్యమాలకు పోడు భూముల పోరాటంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రంతో కలసి నాయకత్వం వహించారు. మండలంలో ప్రజా సమస్యలపై నిరంతరం పని చేస్తున్నారు దేశ వ్యాప్తంగా 19 రాష్ట్రాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులు మహాసభకు పాల్గొంటున్నారు మహాసభకు ప్రతినిధిగా ఎంపిక చేసిన సంఘం రాష్ట్ర కమిటీకి ఆయన అభినందనలు తెలియజేశారు. ప్రతినిధిగా ఎంపికైన బానోత్ బాలాజీ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం జిల్లా కమిటీ సభ్యురాలు ముఖ్య విజయ లు హాజరవుతున్నట్లు ఆయన ప్రతినిధులుగా ఎంపికైన వీరికి వివిధ ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు ,రాజకీయ పార్టీ నాయకులు హర్ష వ్యక్తం చేశారు.



# పేదల ప్రభుత్వం రావాలంటే కాంగ్రెస్ గెలవాలి

**- కాంగ్రెస్ పార్టీని ప్రజలే గెలిపిస్తారు**
**- 52వ డివిజన్‌లో ముహ్వా 'గడపకు గడపకూ కాంగ్రెస్'**

**(ఖమ్మం-విజయంన్యూస్):**

గడప గడపకూ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని ఆ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు ముహ్వా విజయబాబు 52వ డివిజన్ లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. డివిజన్లోని ప్రతి గడపకు తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే సంక్షేమ పథకాలను కరపత్రాన్ని అందజేసి వివరించారు. వృద్ధులను, వికలాంగులను, మహిళలను, చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారం చేపట్టాక ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముహ్వా మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని రాబోవు మూడునెలల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.



# గృహ లక్ష్మీ పథకాన్ని పారదర్శకంగా చేపట్టాలి

**ఏన్కూరు సెప్టెంబర్ 12 (విజయం న్యూస్):**

గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్యాన్ని నివారించి, పారదర్శకంగా చేపట్టాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ మండల కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎస్ కె లాల్ మియా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బంధు, బిసి, మైనార్టీ బందును పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కే వెంకటేశ్వర్లు వెంకటలక్ష్మి కృష్ణయ్య గోపులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నామ బాసట

- నామకు అండగా ఉండాలి
- పార్టీ చంద్రుగొండ మండల అధ్యక్షునికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ



ఖమ్మం, సెప్టెంబర్ 12 (విజయం న్యూస్):

పేద వర్గాలకు ఎంపీ నామ నాగేశ్వరరావు బాసటగా నిలుస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు చొరవతో చంద్రుగొండ మండల లబ్దిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఆ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావుకు కనకమేడల అందజేశారు. ఈ సందర్భంగా కనకమేడల మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు చొరవతో మంజూరైన కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీ లబ్దిదారులకు పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. దరఖాస్తు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ నామ ఆర్థిక సాయం మంజూరు చేయించి, ఆదుకుంటున్నారని అన్నారు. అడిగిన వెంటనే నామ స్పందించి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటున్నారని చెప్పారు. ఎంపీ గానే కాకుండా నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో కూడా భారీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద వర్గాలను ఆదుకుంటున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో నామకు మద్దతుగా నిలిచి, మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని కనకమేడల ఖమ్మం జిల్లా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, పత్తిపాక వెంకన్న, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరి చరిత్ర రాయండి

**మన ఊరు -మన చరిత్ర ఎంతో అకట్టుకుంది**
**విద్యార్థులు రాసిన సొంత ఊళ్ళ చరిత్ర**
**తెలంగాణ సాహిత్య అకాడమీ చేపట్టిన వినూత్న ప్రయోగం**
**సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీ శంకర్**



**ఖమ్మం, సెప్టెంబర్ 12(విజయం న్యూస్)**

తెలంగాణ సాహిత్య అకాడమి చేపట్టిన "మనవూరు -మన చరిత్ర" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెండువేల గ్రామాల చరిత్ర నమోదు అయ్యిందని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరు గౌరీశంకర్ తెలిపారు. ఒక సంవత్సర కాలంగా సాహిత్య అకాడమి డిగ్రీ విద్యార్థులచే సొంత ఊళ్ళ చరిత్రను రాయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అపూర్వమైన స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ బిజిఎన్ఆర్ కళాశాల విద్యార్థులు రాసిన 568 గ్రామాల చరిత్రను కళాశాల ప్రిన్సిపాల్ డా. ముహమ్మద్ జాకీరుల్లా విద్యార్థులు కలిసి సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లకు అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు స్థానిక ఎస్ఆర్ బిజిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన "మనవూరు -మన చరిత్ర" ప్రాజెక్టులో జిల్లా కలెక్టరుతో కలిసి జూలూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు, విద్యార్థులు సంయుక్తంగా జరిపిన కృషికి నిదర్శనంగా రెండువేల గ్రామాల చరిత్ర పూర్తి కావడం గర్వించదగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో తమ ఊరిపై ఉన్న అవగాహనను తెలపడమే కాకుండా వారిలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని చెప్పారు. అనేక గ్రామాలలో విద్యార్థులు అధ్యాపకులు, సాహిత్య అకాడమీ భాగస్వామ్యంతో క్షేత్రస్థాయికి వెళ్ళి ఊరి విశేషాలను తెలుసుకుంటుంటే తెలంగాణ లోని ప్రతి ఊరికి ఒక మహోజ్వల చరిత్ర ఉందని ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పినట్లయ్యిందని వెల్లడించారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో నెలకొని ఉన్న దేవాలయాలు, మసీదులు, చర్చీలు, స్థానిక దేవతలు, జాతరలు, పండుగలు, ఆధ్యాత్మికంగా తరతరాలుగా జరుగుతున్న సంప్రదాయ విశేషాలను తమ ఊరిలో ఎంత గొప్పగా నిక్షిప్తమై ఉన్నాయో విద్యార్థులు తమ ఊరి చరిత్రలో నమోదు చేశారని పేర్కొన్నారు. తన ఊరిని ఆనుకుని ఉన్న నదులు, ఏర్లు, వాగులు, వంకలు, బావులు, చెట్లు, పుట్టలు, పర్యావరణ శోభతో తన ఊరు ఏవిధంగా మరిచిపోలేని యాదిగా తమ హృదయాల్లో ఎలా నిండిందో పిల్లలు కలాలు పట్టుకుని తమ ఊరి చరిత్రలో రాశారన్నారు. బోనాలు, బతుకమ్మలు, జాతరలు, కులదైవాల మొక్కులు, ఈ గ్రామచరిత్రల్లో వివరించారన్నారు. హిందూ ముస్లిం క్రయిస్తవ సర్వ మతాలు, సర్వ కులాలు గ్రామంలో కలగలిసి తరతరాలుగా ఎలా సహజీవనం చేస్తున్నారో విద్యార్థులు తమ సోయితో చాటి చెప్పారన్నారు. ఇప్పటికీ గ్రామంలో వావివరుసలతో పిలుచుకోవడం, ఎక్కువ తక్కువ స్థాయిలు మరిచి సహజీవనం చేస్తూ జీవించే జీవనవిధానాన్ని ఈ గ్రామచరిత్రలో రికార్డు చేశారని విశ్లేషించి చెప్పారు. తమ ఊరి కోసం తమ నేల కోసం తమ జిల్లా కోసం రాష్ట్రం కోసం దేశంకోసం త్యాగం చేసిన తన ఊరి మహనీయుల చరిత్రను కూడా ఇందులో పొందుపరిచారని చెప్పుకొచ్చారు. నాటి వీరతెలంగాణ పోరాటంలో, నేటి వేరు తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన తమ ఊరి త్యాగధనుల చరిత్ర విద్యార్థుల కలాల సాక్షిగా నమోదయ్యిందన్నారు. తమ ఊరిలో ఉన్న అంగన్వాడీ ద్వారా ఊరు బడి ద్వారా తన ఊరు పొందిన చైతన్యాన్ని చెప్పడం జరిగిందన్నారు. తమ ఊరి నుంచి ఎదిగి వచ్చిన వాళ్ళు దేశదేశాలకు ఎలా విస్తరిస్తూ పోయారో కూడా ఆ చరిత్రలో చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత గత పదిసంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ "మనవూరు -మన చరిత్ర"లో పొందుపరిచారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఆర్%ఛ%బిజిఎన్ఆర్ విద్యార్థులు 568 గ్రామాల చరిత్రను రాయడం ఒక నూతన చరిత్రకు శ్రీకారం చుట్టినట్లయ్యిందని ఇది గర్వించదగిన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు గౌతమ్ మాట్లాడుతూ, చరిత్రను నిర్మిస్తున్న ప్రజలదే అసలు చరిత్ర అన్నారు. ఊరి చరిత్రను రాసిన వారిని ఊరు ఎప్పటికి గుర్తు పెట్టుకుంటుందని ఆయన తెలిపారు. ఈ నాడు ఈ విద్యార్థులు రాసిన చరిత్రే భవిష్యత్తు తరాలకు గెజిటుగా మారుతుందన్నారు. తమ ఊరి చరిత్రలను రాసి చరిత్రలో తమ కంటూ ఒక అధ్యాయాన్ని రాసుకున్న విద్యార్థులు ధన్యులన్నారు. మీ ఊరి చరిత్రలను చూస్తే మీరే కనిపిస్తారని చెప్పారు. సాహిత్య అకాడమీ చేపట్టిన ఈ కార్యక్రమానికి అండగా నిలవడమే కాకుండా విద్యార్థులు రాసిన చరిత్ర పుస్తకాలను వెలుగులోకి తేవడానికి అన్ని విధాలుగా సహకరిస్తామని గౌతమ్ తెలిపారు. విద్యార్థులు రాసిన 568 గ్రామాల చరిత్ర ప్రతులను కళాశాల ప్రిన్సిపాల్ మొహమ్మద్ జాకీరుల్లా సాహిత్యఅకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, కలెక్టర్ గౌతమ్ లకు అందజేశారు. ఈ సభలో డా.బి.వి.రెడ్డి, వైస్-ప్రిన్సిపాల్ డా.టి. జీవన్ కుమార్, వైస్-ప్రిన్సిపాల్, డా.సీతారాం, డా.మిల్టన్, చరిత్ర శాఖాధ్యక్షులు, డా.జె.రమేష్, తెలుగు శాఖాధ్యక్షులు, డా.సర్వేశ్వరరావు, కామర్స్ విభాగాధ్యక్షులు, డా.వరలక్ష్మి, ఆంగ్లశాఖాధ్యక్షులు, అత్తోట సాంబశివరావు, హిందీ శాఖాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియోషన్ జిల్లా ప్రచార కార్యదర్శిగా వల్లోజి శ్రీనివాసరావు



**ఖమ్మం, సెప్టెంబరు 12(విజయం న్యూస్):**

ఖమ్మం జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియోషన్ జిల్లా ప్రచార కార్యదర్శిగా జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంలో అదనపు పౌరసంబంధాల అధికారిగా పనిచేస్తున్న వల్లోజి శ్రీనివాసరావును నియమిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ప్రచార కార్యదర్శిగా నియమితెల్కెన వల్లోజి శ్రీనివాసరావుకు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ ఎస్.కె.ఖాజామియా, ఖమ్మం పట్టణ అధ్యక్షులు నయిం పాషా, కోశాధికారి శేషు ప్రసాద్, సంజయ్, మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి ఉష్శ్రీ, సుధారణి, కృష్ణకుమారి, మంజుల, శారద, లావణ్య, వెంకన్న, రామకృష్ణ, సాధిక్ అలీ, నరేష్, సుమంత్, శంకర్, రాజు తదితరులు అభినందనలు తెలిపారు.